రాగం : లతాంగి (63వ మేళకర్త రాగం)
తాళం : ఆది (క), కహరువా (హిం)

రచన : శ్రీమతి జొన్నవాడ రాఘవమ్మ
సంగీతం : ఎం. చిత్తరంజన్
గానం : శ్రీమతి విజయలక్ష్మీ దేశికన్

# 38. శ్రీ శేషాచలవాసా

ప॥ శ్రీ శేషాచలవాసా - దయ చూపరా వేంకటేశా

ఆశ్రితజన దీనరక్షా - దేవా - అమర వినుత శేషశయనా ॥శ్రీ శేషాచలవాసా॥

చ॥1 కలియుగ వైకుంఠవాసా - కరుణ చూడు మందహాసా

కామిత ఫలదాత భక్తపోషా - కమలనయన తిరుమలేశా ॥శ్రీ శేషాచలవాసా॥

చ॥2 మనసిజ సుందరవేషా - మ - మ్మేలుము శ్రీనివాసా

మానిత సజ్జన సురమౌని పోషా - మధుర మధుర మృదుహాసా ॥శ్రీ శేషాచలవాసా॥